# బతుకమ్మ, రావణ వధ ప్రశాంతంగా నిర్వహించాలి

## • పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** బతుకమ్మ, దసరా రావణ వధను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.బతుకమ్మ ఆడే చెరువు పరిసరాలతో పాటు నిమజ్జన ప్రాంతాలవద్ద లైటింగ్, పారిశుధ్య పనులు, తాగునీటి వసతి, మైదానాలను చదును చేయడం వంటి పనులు పరిశీలించారు. యతి రాజారావు పార్కులో నిర్వహించే రావణ వద కార్యక్రమ ఏర్పాట్లను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాల తెలంగాణ జనజీవన సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగని, తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమ చిహ్నం బతుకమ్మ అని తెలిపారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో ఆటపాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ తొర్రూరు పట్టణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. పండుగ ప్రకృతితో మమేకమై పర్యావరణ పరిరక్షణకు ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు. పూల బతుకమ్మను తీర్చిదిద్దడం, సామూహికంగా పాటలు పాడుతూ నృత్యం చేయడం తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆనందానికి నిదర్శనమని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ సొంటి రెడ్డి సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, గుండాల



నర్సయ్య,చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, ధరావత్ సోమన్న, తూనం శ్రావణ్ కుమార్, రాజేష్ నాయక్,భూసాని రాము, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్,అలువాల సోమయ్య, బసనబోయిన రాజేష్ యాదవ్, ప్రవీణ్ గౌడ్,మహేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, కృపాకర్ రాజు, చంటి, నడిగడ్డ మధు, భూతం భరత్, దేవుడు, ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతను వివిధ రూపాలలో అలంకరణ

## - బోనాలు సమర్పించిన మహిళలు భక్తులు



**ధర్మారం సెప్టెంబర్ 28 ( ది క్రైమ్ న్యూస్):** దుర్గామాత శ్రీమహాచండీ దేవి అలంకరణ తో పాటు దేవతలకు బోనాలు సమర్పించిన భక్తులు ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామంలో శ్రీ విజయ దుర్గా సేవా సమితి శరన్నవరాత్రోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి రోజు శ్రీ లలిత సహస్రనామ స్తోత్ర, పారాయణం నిర్వహిస్తారు. రోజు దుర్గామాతను వివిధ రూపాలలో అలంకరణ చేస్తారు. ఆదివారం రోజున శ్రీ మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.శ్రీ విజయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గమాత మండపం వద్ద నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని బాజా బజంత్రీలు, డప్పు చప్పులతో ఊరేగింపుగా పోచమ్మ గుడి వద్దకు పోయి దేవతకు బోనాలు సమర్పించారు. గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు,మాల ధారణ ధరించిన భక్తులు,మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ క్రికెట్‌కు గుర్తింపు తప్పనిసరి

# చారిత్రక అన్యాయాన్ని సవరించండి

## • బీసీసీఐ నూతన అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌ను టిడిసిఏ అధ్యక్షుడు, సాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి

**ముంబై/ హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్): సెప్టెంబర్ 28:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన యువకులు క్రికెట్ క్రీడలో విశేష ప్రతిభను కనబరుస్తున్నా, వారికి సరైన గుర్తింపు లభించడం లేదు. ఈ పరిస్థితికి పరిష్కారం చూపాలని, తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వాలని బీసీసీఐ నూతన అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌ను టిడిసిఏ అధ్యక్షుడు, సాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. **తెలంగాణ క్రికెట్ కు చారిత్రక అన్యాయం** తెలంగాణలో క్రికెట్ అభివృద్ధి 90 సంవత్సరాలుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనే సాగుతోంది. నిజాం కాలంలో ఏర్పడిన ఈ సంఘంలో ప్రస్తుతం 200కి పైగా క్లబ్బులు ఉన్నప్పటికీ, వాటిలో 190కి పైగా క్లబ్బులు హైదరాబాద్ నగరానికే పరిమితమయ్యాయి. మిగిలిన తెలంగాణ ప్రాంతానికి మాత్రం కేవలం పది క్లబ్బులు మాత్రమే ఉన్నా, వారికి సరైన అవకాశాలు, గుర్తింపు లభించలేదని వెంకటేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. **అవినీతిలో కూరుకుపోయిన హెచ్‌సీఏ** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ దేశంలోని అత్యధిక అవినీతి కేసులు ఎదుర్కొంటున్న క్రికెట్ సంఘంగా నిలిచిందని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఆటగాళ్ల ఎంపికల నుండి ఉప్పల్ స్టేడియం నిర్మాణం, నిర్వహణ వరకు







అనేక కాంట్రాక్టులు అవినీతి మయం అయ్యాయని, మాజీ కార్యదర్శులు, అధ్యక్షులపై అనేక కేసులు నమోదయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ గ్రామీణ క్రికెట్ అభివృద్ధి దెబ్బతింటోందని పేర్కొన్నారు. **ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానం** గుజరాత్ రాష్ట్రంలో సౌరాష్ట్ర, గుజరాత్, బరోడా అనే మూడు వేర్వేరు సంఘాలకు బీసీసీఐ గుర్తింపు ఇచ్చింది. మహారాష్ట్రలో బొంబాయి, విదర్భ, మహారాష్ట్ర అనే మూడు సంఘాలు కూడా గుర్తింపు పొందాయి. అంతేకాకుండా పంజాబ్ రాష్ట్రంలో రెండు సంఘాలు, చండీగఢ్ క్రికెట్ సంఘానికి కూడా ప్రత్యేక గుర్తింపు కల్పించారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మాత్రమే కొనసాగి, తెలంగాణ గ్రామీణ క్రికెట్‌కు గుర్తింపు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. **తెలంగాణ గ్రామీణ క్రికెట్‌కు గుర్తింపు అవసరం** తెలంగాణ రాష్ట్రంలో 32 జిల్లాలు ఉన్నప్పటికీ, వాటికి సంబంధించిన జిల్లా క్రికెట్ సంఘాలు ఇంకా ఏర్పాటు కాలేదు. గత తొమ్మిది సంవత్సరాలలో రంజీ ట్రోఫీకి గ్రామీణ ప్రాంతాల నుండి ఒక్క ఆటగాడికీ అవకాశం రాకపోవడం, లో కూడా ఒక్క గ్రామీణ ప్రతిభావంతుడికి స్థానం లభించకపోవడం ఈ అన్యాయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. **టీడీసీఏకు గుర్తింపునివ్వండి** తెలంగాణలో గ్రామీణ క్రికెట్ ప్రతిభకు కావలసిన గుర్తింపు ఇవ్వాలంటే వంటి సంఘాలకు అధికారిక గుర్తింపు తప్పనిసరి. రాష్ట్రంలోని యువ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే వారిని ప్రోత్సహించే వేదికలు, అవకాశాలు ఏర్పడాలి. కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితమైన ఆధీనంలో ఇది సాధ్యం కాదని అనుభవం చూపిస్తోంది. కాబట్టి, తెలంగాణ గ్రామీణ క్రికెట్‌ను కాపాడటానికి, అభివృద్ధి చేయటానికి బీసీసీఐ తక్షణమే చర్యలు తీసుకోవాలి.

# గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించిన కనగర్తి వాసి..

**ఇల్లందకుంట సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** కనగర్తి గ్రామానికి చెందిన కొత్త మొగిలి-వనమాల కుమారుడు కొత్త రాజు ఈ రోజు వెలుబడిన గ్రూప్ 2 ఫలితాలలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా నియామకం అయినారు. ఇతడు ప్రస్తుతం జమ్మికుంట అగ్నిమాపక కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్నారు. కష్టపడి చదివి ఈ విజయం సాధించి నందుకు తనకు సహకరించిన అమ్మ నాన్న మరియు తన కుటుంబ సభ్యులకు అగ్నిమాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తన లక్ష్యం గ్రూప్ 1 అని అన్నారు.



# మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ఉమ సాగర్

**ఎండపల్లి,సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటూతున్నాయి. జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ ఘాట్‌ల వద్ద ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్సై ఉమ సాగర్ తెలిపారు. దుర్గాదేవి నిమర్జననికి వెళ్లే భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండప నిర్వాహకులకు సూచించారు. పుట్టింటికి వెళ్లే మహిళలు తప్పనిసరిగా స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని తద్వారా దొంగతనాలు జరగకుండా గస్తీ కాస్తామని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగని జరుపుకోవాలని పాత కక్షలను మనస్సులో పెట్టుకొని గొడవలకు దిగారాదని పేర్కొన్నారు. మందుబాబులు రాత్రి వెళ్లాలో రహదారులపై బైక్ లపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేసి లాడ్ ఆర్డర్ అతిక్రామిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితిలో 100కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. మండల ప్రజలందరికి ముందస్తుగా సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.



# సద్దుల బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలను జయప్రదం చేయండి

**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** రామగుండం-త్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో 29-09-2025 సోమవారం సాయంత్రం 06:00 గంటల నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు "సద్దుల బతుకమ్మ ఫ్యామిలీ డే వేడుకలు" నిర్వహించబడునని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట- పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.



## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి

శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# కాంగ్రెస్ నాయకుల చేతిలో బతుకమ్మకు అవమానం

- అధికార పార్టీ మండల అధ్యక్షుడి నిర్వాకం
- చెప్పులతో బతుకమ్మ ఫోటోలకు ఫోజులు
- సామాజిక మాధ్యమాల్లో వైరల్ - ఆగ్రహిస్తున్న మహిళలు

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి చెప్పులతో దిగిన బతుకమ్మ ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని పూర్తిగా మార్చి వేయడం ... చేతిలో ఉన్న బతుకమ్మను తొలగించడం తో గతంలో జరిగిన రగడ రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదు. తెలంగాణ తల్లిని పేదరాలిగా చూపడం కేవలం అధికార పార్టీ వాళ్లకు మాత్రమే నచ్చింది. తెలంగాణ తల్లి నుండి బతుకమ్మను వేరు చేయడం, పేద తల్లిగా చూపడం ఒక ఎత్తు అయితే.... ఇప్పుడు కనీసం బతుకమ్మ చీరల పంపిణీ కూడా చేయలేకపోవడం మరో ఎత్తు. ఇదిలా ఉండగా బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం.. ఇప్పుడు ఇలా అవమాన పరుస్తూ చెప్పులతో ఫోటోలకు ఫోజులిస్తూ మండల పార్టీ అధ్యక్షుడి నిర్వాకాన్ని జనం ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. మీరేమీ చేయరు, చేయకున్నా పరవాలేదు కానీ ఇలా అవమానపరచడం ఏమిటి? అంటూ పలువురు ఆవేదన వ్యక్తపరుస్తూ.. ప్రశ్నిస్తున్నారు.



# గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**గొల్లపల్లి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కాగా గౌరవ అధ్యక్షులుగా గుండ సాయిలు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మునిగాల శేఖర్ గౌడ్,కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్ కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో గత 7సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయిన బైరి కేశవ్

## - ఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ గ్రూప్ 2లో ఎక్సై జ్ ఎస్సైగా సెలెక్ట్

**ఎండపల్లి, సెప్టెంబర్ 28 : (ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బైరి రాజేశం కుమారుడు బైరి కేశవ్ ప్రస్తుతం ఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ గ్రూప్ 2 ప్రిపేర్ అవుతూ గ్రూప్ 2 ఎగ్జామ్ రాయగ గ్రూప్ 2 లో ర్యాంకు వచ్చి ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా బంధువులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తోటి స్నేహితులు, అధికారులు, తహసిల్దార్ పొనగంటి నవీన్, జగిత్యాల టౌన్ ఎస్ఐ చుంచు రవి కిరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎండి హఫీజ్, బొంగోని వెంకటేష్, పలు రాజకీయ నాయకులు అమరగొండ సత్యనారాయణ, అమరగొండ దివాకర్, సత్యం, అంజీ, లింగయ్య, తిరుపతి, మల్లేశం, శ్రీనివాస్, బట్టు వినోద్, మహేష్ పలువురు అభినందించారు.



# సంపాదకీయం

## రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలొ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

# ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్26:** బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను



విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పించన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

## సీమ సమస్యలపై నాన్చివేత వెనకబాటుకు అందరూ బాధ్యులే

**కడప, సెప్టెంబర్26:** సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్‌ఎల్‌సి, పెన్నా- అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

## ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ


### ఎగవేత దారుల్లో కనిపించని భయం

### సామాన్య ఖాతాదారులే బలిపశువులు

ముంబయి,సెప్టెంబర్26(ఆర్‌ఎన్‌ఎ): పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

# నిష్కామక కర్మ !

**తిరుమల, సెప్టెంబర్26:** యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీ పరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.



# వైన్ షాపుల లైసెన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వైన్ షాపుల లైసెన్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చెల్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీ.ఐ బాలానగర్ ఎక్సైజ్ (ఇన్చార్జి) సీ.ఐ టి.యాదయ్య పేర్కొన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్కే. ఫయాజొద్దీన్ సూచనల మేరకు దుకాణాలకు సంబంధించిన వివరాలను సీ.ఐ వెల్లడించారు. మేడ్చెల్ జిల్లా లో మొత్తం 118 మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. **కేటాయింపులు ఇలా..** బాలానగర్ లో 42, కుత్బుల్లాపూర్ లో 47, మేడ్చెల్ లో 29 వైన్ షాపులు ఉన్నట్లు తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 42 వైన్ షాపుల్లో 02 షాపులను షెడ్యూల్ కులాల వారికి, కుత్బుల్లాపూర్ లోని 47 షాపుల్లో 05 గౌడ, ఒకటి ఎస్టీ, ఒకటి షెడ్యూల్ కులాల వారికి, మేడ్చెల్ లోని 29 షాపుల్లో 06 గౌడ, 02 షెడ్యూల్ కులాల వారికి కేటాయించినట్లు వెల్లడించారు. కేటాయింపులు పోగా మిగిలినవి జనరల్ కేటగిరీ కిందకి వస్తాయన్నారు. ఈ నెల 26 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, ఆసక్తిగల వారు అక్టోబరు 18న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అక్టోబరు 23న ఉప్పల్ ఫిర్జాదిగూడ ఇందిరానగర్ కాలనీ సాయినగర్ లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్ లో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి అభ్యర్థులను ఎంపిక చేయన్నుట్లు ఆయన తెలిపారు. లక్కీడ్రా ద్వారా వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లైసెన్స్ డిసెంబరు 01, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 118వ జయంతి వేడుకలు

**- జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**



**భూపాలపల్లి/కాటారం/ సెప్టెంబర్ - 28: (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ లు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా పీక కిరణ్ మాట్లాడుతూ,మనుషులను చంపగలరేమో కానీ,వారి ఆశయాలను చంపలేరని చాటిచెప్పిన విప్లవవీరుడు సర్దార్ భగత్‌సింగ్ అని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛాకాంక్షను రగిల్చి, స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడు.గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్‌సింగ్. ఉరికొయ్య ముందు నిల్చొని ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదమిచ్చారు.ఆ ధైర్యమే విప్లవ ప్రవాహంలా మారి నేటి తరాలకు మార్గదర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, కాలినేని రాజమణి, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ - 28:(ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన ప్రత్యేక పూజలకు బాలానగర్ డివిజన్ వినాయక నగర్ యూత్ మండలి అనిల్ గౌడ్, జనసేన నాయకుడు గడ్డం కిషోర్ నాగరాజు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, నరేష్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ "మన్ కి బాత్" కార్యక్రమానికి హాజరైన డా. లక్ష్మణ్





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ (మనసులోని మాట) "మన్ కి బాత్" 126వ ఎపిసోడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని లక్ష్మణ్ ని మర్యాద పూర్వకంగా కలిసి "మన్ కి బాత్" కార్యక్రమాన్ని వీక్షించారు. దేశ ప్రజలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా సంభాషించారని, దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత పాత్ర, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మహిళా సాధికారత వంటి పలు కీలక అంశాల పై మోడీ తన ఆలోచనలు పంచుకున్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రధాని సాధారణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకుంటూ, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. "మన్ కీ బాత్" ద్వారా ప్రధాని దేశ యువతకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు, వ్యాపారవేత్తలకు, కార్మికులకు ప్రోత్సాహం అందజేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారని




తెలిపారు. "మన్ కీ బాత్" కార్యక్రమం ప్రజలలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తోందని కార్యక్రమం అనంతరం లక్ష్మణ్ తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివేకానందనగర్ కాలనీ వాసులు, పలు సంఘాల నాయకులు, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ






**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** దసరా పండుగను పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీలు సంయుక్తంగా పాపిరెడ్డినగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించుకోవాలన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఉట్ల చంద్రారెడ్డితో పాటుగా ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,



కోశాధికారి శంకర్ రెడ్డి సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య , వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీ, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్ ):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్‌లో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం సందర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# వీణవంకలో మహా అన్నదానం...

**వీణవంక సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం రోజున ఫౌండర్ %డ% ఎఫ్ టి వి సి ఓ%డ% టూరిటో పాడి ఉదయ్ నందన్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి అభిమానులు, వీణవంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు...

**- పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ**

**- మానవ జీవన విధానానికి ఈ పండుగ నిదర్శనం**

**- కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్..**

**జమ్మికుంట సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపు కుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండుగలను జరుపుకోవాలి

◆ ఎమ్మెల్యే, పీ ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ ◆ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్‌ల చేతుల మీదుగా మహిళలకు సారెగా చీరల పంపిణీ

**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** బతుకమ్మ పండుగ పర్వదినం శుభసందర్భంగా ఆడపడుచులు బతుకమ్మ, దసరా పండుగలు ఆనందంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు మహిళలందరికి సారెగా చీరలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ, పేదింటి ఆడపడుచులు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలకు బతుకమ్మ చీరలను అందించిన కార్పోరేటర్ వెంకటేష్ గౌడ్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ దసరా ఉత్సవాలకు డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద, వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. మనంనుందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# గ్రేడ్ 2 కమిషనర్‌గా ఎంపికైన శ్రావణిని అభినందించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని, అలాంటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో, పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం, తన కుటుంబం, తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా, జీవితాలు, ప్రాణాలతో ఆటలు ఆడి, వందలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా భారీగా గ్రూప్ వన్ ఉద్యోగాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ బండి రమేష్ అన్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్ లోని పూజారి లింగయ్య యాదవ్ పుత్రిక పూజరి శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి శ్రావణి నివాసానికి వెళ్లి ఆమెకు అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. లక్ష్మయ్య, బాకీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి: మేకల రమేష్







**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** కుకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి డివిజన్ దయార్ గూడా అంబేద్కర్ పార్క్ వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్వేత స్కిన్ లేజర్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ అండ్ డెంటల్ క్లినిక్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో జనరల్ సమస్యలతో పాటు చర్మం, కేశాలు, దంతాలకు సంబంధించిన సమస్యల పై ప్రత్యేక వైద్య పరీక్షలు, సలహాలు అందించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం 1:00 గంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మేకల రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజారోగ్యం పట్ల తాము కట్టుబడి ఉన్నామని, భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని మేకల రమేష్ పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో పలువురు ప్రముఖ నిపుణులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు. డా. నాగరాజు (ఎండీ డీవీఎల్) కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్, కాస్మటాలజిస్ట్, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్‌గా సేవలందించారు. డా. ఆమ్రు భుక్య (ఎండీ, డీఎన్‌బీ) కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ అండ్ కాస్మటాలజిస్ట్ చికిత్స అందించారు. డా. స్వేత బింగి (బీడీఎస్, ఎఫ్‌సీఈ) స్వేత క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా దంత సమస్యలను పరిశీలించారు. డా. ప్రసున (బీడీఎస్) దంత వైద్యురాలిగా సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జనరల్ సమస్యలతో వచ్చిన పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య నిపుణుల సేవలను ఉచితంగా వినియోగించుకున్నారు.

## వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహిస్తే వ్యాపారాభివృద్ధి సాధ్యం

- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** వినియోగదారుల అభిరుచులు, ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన వ్యాపారం కొనసాగిస్తే ఏ వ్యాపారమైన అభివృద్ధిలో పురోగమిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం కె పి హెచ్ బి కాలనీ ఆరో ఫేస్ లో జలగం నిఖిల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్ర దుకాణాన్ని బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార నిర్వహణ కొనసాగాలని సూచించారు. నాయకులు లక్ష్మయ్య ,శివాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: కనకం అశోక్



**మానకొండూర్, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకై శనివారం సాయంత్రం వెలువడిన సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్ల జాబితా గ్రామాల్లోని ఆశావాహుల్లో కొందరిని నిరుత్సాహ పరిస్తే మరికొందరిలో ఆనందోత్సాహాన్ని నింపింది. పచ్చునూరు సర్పంచ్ స్థానం ఎస్సీ(జనరల్)కి కేటాయించడంతో ఆశావాహుల సంఖ్య తగ్గి కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ నుండి పోటీకి తలపడనున్న ముగ్గురు ఆశావాహుల్లో కనకం అశోక్ ఒకరు. ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యే కవ్వంపల్లితో ఉన్న సాన్నిహిత్యంతో 2009 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సింగిల్ విండో వైస్ చైర్మన్ గా, ప్రభుత్వ పాఠశాల కమిటీ చైర్మన్ గా పనిచేసి కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా వ్యవహరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ బరిలో నిలిచేందుకు కనకం అశోక్ సిద్ధమయ్యారు. గ్రామ అభివృద్ధికోసం అనుభవంతో పాటు ప్రజా సేవకై ప్రత్యేక సంకల్పంతో ఉన్న తనను ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచ్ గా ఎమ్మెల్యే కవ్వంపల్లి పూర్తి సహకారంతో గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలకు రూపకల్పన చేసి పచ్చునూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనకం అశోక్ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల పట్ల పెద్ద మనసు చాటుకున్న మాజీ ఉప సర్పంచ్



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకగా ఆదివారం నూతన వస్త్రాలను అందించి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ తన పెద్ద మనసును చాటుకున్నారు. గ్రామానికి పారిశుధ్య కార్మికులు చేసే సేవలు మరువలేనివని వాళ్ళ విధుల మూలంగానే ప్రజలకు చాలా వరకు వ్యాధులు దూరమై గ్రామాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని కొనియాడుతూ పారిశుధ్య కార్మికులకు ఏటా తన వంతు సాయాన్ని అందిస్తున్నట్లు పొన్నం అనీల్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి,మున్ననూరి గోవిందరావు, బూడిద వేణుకుమార్, నార్ల అశోక్, అక్కెపెల్లి కొమురయ్య, గుర్రాల వెంకటయ్య, సుధగోని శ్రవణ్, సానగొండ ఆయిలయ్య,దుర్గం మధునయ్య, కొలిపాక రాజయ్య, సానగొండ సది, కారోబార్ అశోధ సురేష్, గీకురు రాములు పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో గుంతలు పూడ్చివేత



**ముత్తారం. సెప్టెంబర్. 28. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని గొల్లవాడలో వర్షాకాలం వస్తే చాలు రోడ్డు బురదతో నిండిపోతుంది. రోడ్డు పూర్తిగా గుంతలు అయి నీరు,బురద నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య తీవ్రతరం కావడంతో ఆ వార్డు ప్రజలు సొంత నిధులతో గుంతలను పూడ్చి వేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వడ్రంగి చూపు సజీవం..!

- అనారోగ్యంతో కోటగిరి లక్ష్మయ్య మృతి
- నేత్రదానం చేసిన కుటుంబం
- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు




**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు నేత్రదాత కుటుంబం. పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ గ్రామంలో నివసించే వడ్రంగి కోటగిరి లక్ష్మయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారులకు సదాశయ బాధ్యులు లక్ష్మణ్ అవగాహన కల్పించారు. స్పందించిన కుమారులు కోటగిరి రాజయ్య, కోటగిరి కొమురయ్య ,కోటగిరి సదయ్య, కోటగ కోటగిరి రాము నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య శంకరమ్మ కుమారులు, కోడళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, కమాన్పూర్ మండల అధ్యక్షులు చారి ,జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి అభినందించారు. లక్ష్మయ్య అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## మహాచండి అవతారంలో అమ్మవారు



**ముత్తారం.సెప్టెంబర్.28. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, అడవిశ్రీరాంపూర్, ముత్తారం, లక్కారం గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత 7 వ రోజు శ్రీ మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లి గ్రామంలో లీడర్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి వద్ద చండి యాగం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాగంలో అధిక సంఖ్యలో దుర్గమ్మ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు చారి, రాజ్ కుమార్, సాయి, రవీందర్, రాజేందర్, అరవింద్, సత్యనారాయణ, రాజేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ నాయకులవి మోసపూరిత మాటలు

### -హెచ్ఎంఎస్ అశోక్ ఆరోపణ




**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్): సెప్టెంబర్ 28:** ఏఐటీయూసీ నాయకులు మరో మోసపూరితమైన ఒప్పందం చేసిందని హెచ్ ఎం ఎస్ ఉప ప్రధాన కార్యదర్శి గోసిక అశోక్ ఆరోపించారు. ఆదివారం స్తానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సింగరేణి రామగుండం మూడవ ఏరియా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో 1998 వీళ్లు గెలవకముందు అన్ఫిట్ అయిన వారి పిల్లలకు డిగ్రీ చేసిన వారికి గ్రేడ్. 2 క్లర్కు అన్ఫిట్ అయిన వాళ్ళకి ఉన్నదనీ, అది కూడా ఒప్పందం చేసుకున్నామని ఏఐటీయూసీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. రెండు నెలల క్రితం 7 ఎల్.ఈ.పి గని ప్రమాదంలో ఒక ఓవర్మేన్ మరణిస్తే, వారి కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబు ఇచ్చారు. శ్రీరాంపూర్ లో ఒక ఆపరేటర్ మరణిస్తే ఆయన కుమారుడికి డిప్లమా ఉంటే ఫోర్ మెన్ ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ వాళ్లు గెలిచాకనే సింగరేణి సర్వనాశనమైందనీ, గ్రేడ్. 2 ఇప్పించాల్సింది పోయి, గ్రేడ్. 3 ఇప్పిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. అలాగే బడాయిలు కొడుతున్నారు నోరు ఎస్ఆర్పి లో ఒక కార్మికుడు మరణిస్తే అతని కుమారునికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇప్పించిన చరిత్ర హెచ్ఎంఎస్ దే నన్నారు. ఇక ఏఐటీయూసీ గెలిచిన తర్వాతనే సూటబుల్ జాబ్ అనేది తీసేయడం జరిగిందనీ, అధికారుల్లో ఎవరైనా మరణిస్తే వారి డిపెండెంట్లకు 10 పాసైనా సరే, వారికి గ్రేడ్. 2 ఇవ్వడం జరిగిందనీ, వారికిచ్చినప్పుడు, కార్మికుల డిపెండెంట్లకు కూడా సూటబుల్ జాబ్ ఇవ్వాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో నాయకులు కోట మహేష్, రెవెల్లి రాజశేఖర్, గోషిక శ్రీకాంత్, హుస్సేన్, రవి కుమార్, రానా చరణ్, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియాఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం నియామకం



**ఎండపల్లి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి వెల్గటూర్ మండల ఇన్చార్జిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, బాబాసాహెబ్ అంబేద్కర్, కొమరం భీమ్ ,అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలను చైతన్య పరుస్తూ, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సేవ చేస్తారని అన్నారు.నా పైన నమ్మకంతో ఆల్ ఇండియా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి వెల్గటూర్ మండల ఇన్చార్జిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్కి జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

# భక్తితో అమ్మవారిని పూజిస్తే కష్టాలు తొలిగిపోతాయి

## ◆ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





**కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును ఆయన అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయని అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నానన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సింగరేణి ఫ్యామిలీ డే వేడుకల్లో బతుకమ్మ సంబరాలు





**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 28:** స్తానిక సిఈఆర్ క్లబ్ లో సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం శనివారం రాత్రి ఏరియా ఫ్యామిలీ డే వేడుకలు, బతుకమ్మ సంబరాలను నిర్వహించింది. రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏరియా అఫిషియేట్ జీఎం రాముడు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిప్రజ్వలన చేసి, వేడుకలు ప్రారంభించారు. ఇక వేడుకల్లో పాల్గొన్న స్తానిక మహిళలు పెద్ద ఎత్తున తంగేడు, గూనుగు, బంతి, చామంతి, నందివర్ధనం మొదలగు పూలతో పేర్చిన బతుకమ్మలను వెంట తెచ్చి, ఆటా పాటలతో అలరించి, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబజేశారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాలలో జరిగిన క్విజ్ పోటీలలో గెలుపొందిన మహిళలకు, బతుకమ్మ ఆట పాటలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఇక పోటీల్లో మొదటి బహుమతి క్రాంతి అందుకోగా, రెండవ బహుమతి సునీత అందుకుంది. ఇంకా ఈ వేడుకల్లో ఎఐటియూసి ఏరియా కార్యదర్శి జిగురు రవిందర్, ఏరియా డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, స్టోర్స్ డిజియం సుజన్ మెహ్రా, డాక్టర్ రామలక్ష్మి, శ్రీమతి షీలా సుజన్ మెహరా, శ్రీమతి మంజుల మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సేవా సమితి సభ్యులు, కాలనీ మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విప్లవకారుడు భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి

◆ రాష్ట్రవ్యాప్తంగా భగత్ సింగ్ భవనాలను ఏర్పాటు చేయాలి ◆ ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్ పిలుపు

**బెల్లంపల్లి సెప్టెంబర్ 28.(ది క్రైమ్ న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పార్టీ, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగ 118 వ జయంతిని గణంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనుగు మీసాల తో చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంట్ పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం,విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని, అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని, ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని, కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య, వైద్యం ఉద్యోగం,దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి,అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు, బలహీన వర్గాలు రెక్కాడితేనే కానీ డొక్కాడే కష్టజీవులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని, బ్రతుకు బండి లాగలేకపోతున్నారని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము బిగించి, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్, ఎంసిపిఐ యు పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్, తొగరి రాహుల్, సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.



# కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..

### - అన్న ప్రసాదానికి సహకరించిన దాతలకు సన్మానించిన కౌండిన్య యూత్ సభ్యులు



**జమ్మికుంట సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో 29వ వార్డులో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రుల భాగంగా మహా అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది ఇట్టి మహా అన్నప్రసాదనికి సహకరించిన దాతలు కీర్తిశేషులు బుర్ర కనుకయ్య గౌడ్ లక్ష్మీ కుటుంబ సభ్యులు మరియు ఆరెల్లి రాజేశం గౌడ్ మల్లీశ్వరి కుటుంబ సభ్యులను కౌండిన్య యూత్ వారి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కౌండిన్య యూత్ పెద్దలు మరియు యూత్ సభ్యులు, మరియు భక్తులు పాల్గొనడం జరిగింది.

# మందు మీదున్న సోయి... చీరల మీద లేకపాయే.!

- గడువులోగా మద్యం టెండర్లు
- పకడ్బందీ ప్రణాళిక
- బతుకమ్మ చీరలపై చిన్నచూపు
- నేతన్నలదే తప్పు
- సకాలంలో అందించలేదట
- ఇదేమి మార్పంటున్న మహిళా లోకం





**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన చీరలను మసి గుడ్డ పేగులంటూ, ఈ చీరలను నాయకుల భార్యలు కట్టుకుంటారా? 100 రూపాయలు కూడా విలువ చేయని చీరలు ఇవి అంటూ ప్రతిపక్ష హెూదాలో హేళన, అవమానకర వ్యాఖ్యలు చేసిన నాయకులు నేడు ఊదరగొట్టి ఉసూరుమనిపించారు. బతుకమ్మ పండుగకు కొద్ది రోజుల క్రితం నుండి చీరలపై ఎనలేని ప్రచారం చేసుకున్న చేతి పార్టీ నాయకులు నేడు చేతులెత్తేశారు. గత ప్రభుత్వం కంటే బ్రహ్మాండమైన చీరల్ని ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామంటూ గొప్పగా ప్రచారం చేసుకున్నారు. సుమారు 800 రూపాయల విలువైన చీరల్ని అందజేస్తామంటూ తెగ హడావిడి చేశారు. తీరా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ దగ్గరికి వస్తున్న క్రమంలో పూటకు ఒక మాట క్షణానికి ఒక నిర్ణయం లాగా నాయకులు ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వాళ్ళు ప్రకటనలు చేస్తూ తెలంగాణ ఆడబిడ్డలను గందరగోళానికి గురి చేశారు. ఈ క్రమంలో ఒకసారి ప్రతి ఆడపడుచుకు 800 రూపాయల విలువైన రెండు చీరలతో పాటు 15 వేల రూపాయల నగదును కూడా ఇవ్వనున్నట్టు ప్రచారం జరిగింది. ఆ తర్వాత మళ్లీ కేవలం స్వశక్తి సంఘాల మహిళలకు మాత్రమే అంటూ మరో ప్రచారం సాగింది. ఇంతలో ఎంగిలిపూల బతుకమ్మ రానే వచ్చింది. కానీ ఒక్క చీర కూడా ఆడపడుచులకు పంపిణీ చేసిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వం. సద్దుల బతుకమ్మకు కూడా అందించలేక సతికిలబడ్డది.పండగ తర్వాత ఇస్తామంటూ ఇప్పుడు మళ్ళీ ప్రచారం జరగడంతో మహిళలోకమంతా కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా మంత్రి ధనసరి అనసూయ ప్రకటనతో చీరల పంపిణీ ఇక లేదన్న విషయం స్పష్టమైనది. దీనంతటికీ కారణం నేతన్నలు సరైన సమయంలో ఇవ్వకపోవడం అంటూ మంత్రి చెప్పడం హాస్యాస్పదం. ఎందుకంటే ఈ ప్రభుత్వానికి మద్యం మీదున్న శ్రద్ధ చీరల పంపిణీ మీద లేదన్నది స్పష్టంగా అర్థం అవుతుంది. కొద్ది రోజుల్లో మద్యం టెండర్లు ముగిసే సమయం దగ్గర పడుతున్న విషయాన్ని ముందుగానే గ్రహించి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేస్తున్న ప్రభుత్వ పెద్దలకు బతుకమ్మ పండుగ,దసరా పండుగ ఎప్పుడు ఉందో తెలియకపోవడం ఆశ్చర్యం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ చివరి లేదా అక్టోబర్ మొదటి వారంలో వచ్చే బతుకమ్మ పండుగను పాలకులు ఎలా మరిచిపోయారు?అన్నదే ఇక్కడ ప్రశ్న. నిజంగా వీళ్లకు చీరల పంపిణీ మీద శ్రద్ధ ఉన్నట్టయితే గత ప్రభుత్వం ఎన్ని చీరలు పంపిణీ చేసింది అన్న లెక్క వీళ్లకు తెలియదా? ఆ చీరల కంటే నాణ్యమైన చీరలను అంతే మొత్తంలో తయారు చేయాలంటే నేతన్నలకు ఎంత సమయం అవసరం అవుతుంది? అనే లెక్కలను పూర్తిగా మర్చిపోయి దూప అయినప్పుడే బాయి తవ్వాలని చూస్తే ఎలా? అంటూ ప్రశ్నిస్తున్నారు మహిళలు. ఏది ఏమైనా గత ప్రభుత్వం ఇచ్చిన చీరలకంటే ఖరీదైన చీరలు అందుకుంటామని ఆశపడ్డ ఆడపడుచులు పండుగ తరువాత ఇస్తే ప్రయోజనం ఏమిటి? మద్యం టెండర్ల మీద ఉన్న శ్రద్ధ చీరల పంపిణీ మీద లేదెందుకు? అంటూ అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

- నేత్రదాత పెండ్లి బుచ్చిరెడ్డి సంస్మరణలో వక్తల పిలుపు
- కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం





**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** అపోహలు, అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి, ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అందరూ ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి జాతీయ ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామానికి చెందిన పెండ్లి పుచ్చిరెడ్డి రైతు ఇటీవల మృతి చెందగా. కుటుంబ సభ్యులు బుచ్చిరెడ్డి నేత్రాలను దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మృతుని నివాసంలో గురువారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూక రమేష్, సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా బుచ్చిరెడ్డి నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించిన మృతుని , భార్య, కుమారులు పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అన్ని దానల్లోకెల్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు. లింగమూర్తి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారి బంధువులలో 20 మంది నేత్ర అవయవ దేహదానాలకి ముందుకు రావడం జరిగింది వారికి డోనార్ కార్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీనామా సదాశయ బాధ్యులు మహేందర్ రెడ్డి, లెగిసెట్టి మధు ,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు ఉద్యోగులు బంధుమిత్రులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను మరియు నేత అవయవ దేహదానాలకు ముందుకు వచ్చిన వారిని జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత , రామగిరి మండల అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి అభినందించారు.

# మహిళలందరికీ రోల్ మోడల్ ప్రపంచ యూత్ అర్చరి చాంపియన్ చికిత

## -ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా (అండర్-21 విభాగం) ఫైనల్ మ్యాచ్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్ పై గెలుపొంది వరల్డ్ ఛాంపియన్ గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకం ఎగరేసిన పెద్దపల్లికి చెందిన తానపర్తి చికిత ఆదివారం బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గత నెల ఆగస్టు నెలలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో నికిత ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కు వివరించారు.ఆర్చరీ పోటీల్లో చికిత అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ఆయన ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలకు నిదర్శనం. ఈ విజయం కేవలం చికిత ఒక్కరిదే కాదు, ఇది దేశం గర్వించదగ్గ విషయం అని కొనియాడుతూ చికితకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య లక్ష రూపాయలను ఆర్థికసాయం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డను క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చికితలోని ప్రతిభను వెలికితీయడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అభినందించారు.

# గ్రామాల అభివృద్ధికి శ్రీధర్ బాబు కృషి

**- 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ రూ.3,00,000 నిధుల మంజూరు - అభయాంజనేయ స్వామి ఆలయం ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం - మాజీ ఎంపీటీసీ చిందం మహేష్**





**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ అన్నారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ రూ.3,00,000 నిధులతో శ్రీ శ్రీ శ్రీ శివ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ స్థానిక ప్రజల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోర్ కొప్పుల నీరజ, తులసి రామ్ సెంటె నరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, మాజీ సర్పంచ్ దేవునూరి శ్రీనివాస్, రజిత సంఘటిత మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ మట్ట రాజ్ కుమార్, దేవునూరి రాజేష్, శ్రీధర్ వీణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి కంపెనీలో మహిళా కార్మికులకు బతుకమ్మ సెలవు ఇవ్వాలి

**- మహిళా కార్మికుల మనోభావాలను సింగరేణి యాజమాన్యం గౌరవించాలి - సింగరేణి యాజమాన్యం బతుకమ్మ పండుగ రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి - మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు మొల్మురి శ్రీనివాస్**



**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు,బీజేపీ సీనియర్ నాయకులు మొల్మురి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ పండుగగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ప్రత్యేక సెలవు ప్రకటించాలని అలాగే ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారిక పండుగగా గుర్తించి, పాఠశాలలు, కార్యాలయాలకు సెలవు ఇస్తోంది. అయితే, వేలాది మంది మహిళలు పనిచేస్తున్న సింగరేణి బొగ్గు గనుల్లో ఇప్పటికీ ప్రత్యేక బతుకమ్మ సెలవు అమలు కాలేదు.ఉద్యోగినులు చెబుతున్నట్లు, బతుకమ్మ పండుగ తమ సాంప్రదాయాలకు, ఆచారాలకు, కుటుంబ సమైక్యతకు ప్రతీక. ఇలాంటి వేడుకలకు సెలవు ఇస్తే మహిళా కార్మికుల ఉత్సాహం మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా ఈ డిమాండ్‌ను మద్దతు ఇస్తూ, సింగరేణి యాజమాన్యంచే వెంటనే ఒక రోజు బతుకమ్మ సెలవు ప్రకటించాలని కోరారు. మహిళా కార్మికుల మనోభావాలను గౌరవిస్తూ, సింగరేణి యాజమాన్యం బతుకమ్మ పండుగ రోజును వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి పేర్కొన్నారు. అలాగే పూలతో అన్ని దేవుళ్లను పూజిస్తాం కానీ పూలను కూడా పూజించే తెలంగాణ ప్రాంతం బతుకమ్మ పండుగను గుర్తించి జాతీయ పండుగ గా గుర్తించాలని కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు దృష్టికి తీసుకొని వెళ్తా బిజెపి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్ అన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి





**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, ముస్కానిపేట,ఇల్లంతకుంట,గొల్లపల్లి గ్రామాల్లోని "దుర్గామాత" మండపాలలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండలకేంద్రానికి చెందిన ఒగ్గు లక్ష్మీనారాయణ, గొల్లపల్లికి చెందిన పున్ని వేణు, వెంకట్రావుపల్లెకి చెందిన సొల్లు బాలయ్య, కందికట్కూరుకి చెందిన తాళ్లపల్లి బాలయ్యలు ఇటివల మృతిచెందగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, అధికార ప్రతినిధి పసుల వెంకటి, మహిళ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తీగల పుష్పలత గౌడ్,మండలాధ్యక్షురాలు వెలిచాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కొలిపాక శ్రీనివాస్ ఆర్థిక సహకారం

**- పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను కొలిపాక శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల ఐక్యత, సేవా భావం సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించి పాత్రికేయ వర్గానికి తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు. జర్నలిస్టులు మరింత సౌకర్యాలతో తమ వృత్తిని సాగించేందుకు అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# ట్రాలీ కింద పడి బాలుడు మృతి



**ముత్తారం. సెప్టెంబర్. 28. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలో ఆటో ట్రాలీ కింద పడి 3 ఏళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన తిరునహరి శ్రీనివాస్ - మంజులల కుమారుడు అయాన్ష్ ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన జంపయ్య అనే వ్యక్తి స్క్రాప్ ను ఆటో ట్రాలీలో వేసుకొని వెనుకకు తీస్తుండగా ప్రమాదవశాత్తు బాలుడు వెనుక టైర్ కింద పడడంతో తీవ్ర గాయల పాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్టు తెలిపారు.

# సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

● ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదూ ● శాంతియుతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి ● స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద నేడు బతుకమ్మ వేడుకలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ ఆడే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లను ఆదివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలను అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ ఎ.ఈ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 24.30 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు

● మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం.. ● కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమం.. ● పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం ?24.30 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవనం , పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల భవనాలు నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో తాను శాసనసభ్యుడుగా ఎన్నికైనప్పటి నుండి రూ. 1.03 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, చికట్ల మండేయ్య, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్,, కార్యకర్తలు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సామాజిక భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయండి

## - మంత్రి శ్రీధర్ బాబును కోరిన మంథని ముకాస నేతలు



**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గ కేంద్రం ఐన మంథని లో మున్నూరు కాపు సంఘం కార్యకలాపాల కోసం, శుభ కార్యాల నిర్వహణ కోసం, రాబోయే తరాలకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును మున్నూరు కాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోని నేతలు వినతిపత్రం అందించారు. ఈ మేరకు హైదరాబాద్ లో గల హైటెక్ సిటీలోని ఒక హోటల్లో జరిగిన ఓ ప్రయివేట్ కార్యక్రమంలో ఇంటివలె మంత్రిని కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలో గల 10 మండలాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులను నమ్ముకొని పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు నాయకులు ఉన్నారని, అదేవిధంగా జనాభా ప్రకారంగా కూడా మంథని నియోజకవర్గం పరిధిలో మున్నూరు కాపులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా రాజకీయంగా , ఆర్థికంగా, సామాజికంగా మున్నూరు కాపు సంఘం సభ్యులు ఇప్పటికీ వెనుకంజలోనే ఉన్నారని అన్నారు. మున్నూరు కాపు కుల సంఘం ఐక్యత కోసం గత కొన్ని ఏండ్లుగా గ్రామగ్రామాన కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని ఉన్న మంథని డివిజన్ కేంద్రంలో సంఘం అవసరాల కోసం, సమావేశాల నిర్వహణ కోసం, శుభ కార్యక్రమాల నిర్వహణ కోసం స్వంత స్థలం కానీ, భవనం కానీ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని,మొదటి నుండి కూడా బలహీన వర్గాలపై అందునా మున్నూరు కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే తమరి హయాంలో మున్నూరు కాపు సంఘం నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని మంథని డివిజన్ కేంద్రం ఐన మంథని లో కేటాయించి సంఘ భవన, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కోటి రూపాయల ప్రభుత్వ నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అత్యధిక స్థానాలు కేటాయించి మున్నూరు కాపులకు తగు ప్రాధాన్యత ఇచ్చి రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు మహాసభ కన్వీనర్, హై కోర్టు న్యాయవాది ఇనుముల సతీష్, మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మంథని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, మాజీ ఎంపిటిసి ఎడ్ల సత్యనారాయణ, మంత్రి వ్యక్తిగత సహాయకులు ఇసంపల్లి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ లు అయిలి శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, కుదుదుల కోటేశ్వర్, సింగిల్ విండో డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, మంథని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంటరి రాజు, మంథని డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు కూర కోటేష్,అయిలి రవి, బొడ్డు శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, లైశెట్టి రాజు, బాసాని రమేష్, నరెడ్ల ఓదెలు, సిలివేరు మహేందర్, తొగరి ఓదెలు, తుంగల సత్తయ్య, కుదుదుల మహాదేవ్, ఎడ్ల సుమంత్, కొండ మహేందర్, చీపిరి శెట్టి రాజన్న, చాట్లపల్లి సంతోష్, సుంకరి మల్లికార్జున్, ఇసంపల్లి నారాయణ, ఇసంపల్లి శ్రీను, మానెం రాజేందర్, పెరుగు తేజ, కోరవేన రవి, దొడ్ల కమలాకర్, దొబ్బల రమేష్, కూర శంకర్, కురుమ శెట్టి సతీష్, లక్కాకుల సత్యనారాయణ, పోగుల సాగర్, చెరుకు తోట సురేష్, సంఘం నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓ యువత మేలుకో... నీ గ్రామాన్ని ఏలుకో..

- వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి పలుకు.
- ఉద్యోగం కోసం కాదు నీ వేట... పాలకుడిగా ఎదుగు
- జీరో బడ్జెట్ పాలిటిక్స్‌కి నాంది పలుకు
- ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ యువతకు పిలుపు.



**జమ్మికుంట సెప్టెంబర్ 28 (ది క్రైమ్ న్యూస్):** నిన్న ప్రకటించినటువంటి స్థానిక సంస్థల రిజర్వేషన్స్ ప్రక్రియలో భాగంగా రానున్న ఎన్నికల్లో చదువుకున్న యువత రాజకీయాల్లో పాల్గొని వార్డు మెంబర్లుగా సర్పంచులు గా ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా గెలుపొంది మీ గ్రామాలకు సేవ చేయాలని ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్ యువతకు పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో చదువుకున్న యువత ఉద్యోగాల వేటలో ఉంటే చదువురాని వారు రాజకీయాలు చేస్తున్నారని, డిగ్రీలు పీజీలు చదివి చిన్నాచితక ఉద్యోగాల కోసం లీడర్ ల ఇంటి చుట్టూ తిరిగి చివరికి నిరుద్యోగిగా రోడ్ల వెంబడి తిరుగుతూ తల్లిదండ్రులకు భారం అవుతూ వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చదువుకున్న యువకుడు ఉద్యోగానికే కాదు రాజకీయాలు చేసి కూడా సేవ చేయొచ్చు అనేటువంటి ఉద్దేశంతోటి ప్రస్తుతం ఉన్నటువంటి స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎవరి స్థాయిని బట్టి వారు ఆయా గ్రామాల్లో నిలబడి గ్రామంలో ఉన్నటువంటి యువతనంత ఏకం చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపాడు. ఓ యువత మేలుకో నీ గ్రామాన్ని ఏలుకో అంటూ వంశపారంపర్య రాజకీయాలకు స్వస్తి ఫలకాలనీ దానికి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ నుండే నాంది పలకాలని, జీరో బడ్జెట్ పాలిటిక్స్ కి శ్రీకారం చుట్టాలని యువతకు పిలుపునిచ్చాడు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షించదగ్గ విషయం

## - రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్




**రామగిరి, సెప్టెంబర్ 28(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో రాజకీయ అవకాశాలు పెంచేందుకు కృషి చేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయుటకు శాస్త్రీయంగా కులగనన చేసి చట్టసభల్లో బిల్లు పాసు చేసి గవర్నర్కు పంపి గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూసి ఢిల్లీలో ధర్నా చేసిన ప్రయోజనం దక్కలేదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించడం కొరకు గడువు నియమించడంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. 42 శాతం రిజర్వేషన్ తో ఎంపీపీ, జెడ్పిటిసి స్థానాలకు సీట్లను కూడా కూడా ఖరారు చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు దక్కుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కల సహకారం అవుతున్నందున బీసీలంతా సంతోషం వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాహుల్ గాంధీకి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు లకు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లోకేష్ కు ఆర్థిక సహాయం అందజేత

